సాక్షి
పశ్చిమగోదావరి

మంగళవారం, 6, ఫిబ్రవరి, 2024



ధర్మకర్తల మండలి ఏర్పాటు

ఆగిరిపల్లి: స్థానిక శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేశారని ఈఓ భవాని తెలిపారు. 20 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.



ఆడ పిల్లలను రక్షిద్దాం

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఆడపిల్లలను రక్షిద్దాం.. చదివిద్దాం అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.శ్రీదేవి అన్నారు. మాధవరం సెక్టార్‌లో భేటీ బచావో, భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.



బాధ్యతల స్వీకరణ

ఏలూరు (మెట్రో): పోలవరం ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ యూనిట్-2 ఏలూరుకు సంబంధించి ల్యాండ్ ఎక్విజిషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా మేరుగు ముక్కంటి బాధ్యతలు స్వీకరించారు.

న్యూస్‌రీల్

డీపీఓగా విక్టర్



కలెక్టర్‌కు పూలమొక్క అందిస్తున్న డీపీఓ

భీమవరం(ప్రకాశం చౌక్) : పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ అధికారిగా ఆర్.విక్టర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ పి.ప్రశాంతిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన డీపీఓ జీవీకే మల్లికార్జునరావు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు డ్వామా ఏపీడీగా బదిలీపై వెళ్లారు.

రూ.897 కోట్ల ధాన్యం సొమ్ముల జమ

భీమవరం: సార్వా సీజన్‌లో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రభుత్వం ఇప్పటివరకు రూ.897.32 కోట్లను వారి ఖాతాల్లో జమచేసింది. జిల్లావ్యాప్తంగా 264 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 68,163 మంది రైతుల నుంచి రూ.924.89 కోట్ల విలువైన 4.24 లక్షల టన్నుల ధాన్యం సేకరించారు. దీనిలో భాగంగా రూ.897.32 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. ధాన్యం సేకరించిన 21 రోజుల్లో సొమ్ములు చెల్లించాల్సి ఉన్నా ముందుగానే నగదు జమచేసినట్టు సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజర్ టి.శివరామ్ ప్రసాద్ తెలిపారు. ధాన్యం సొమ్ముతోపాటు గోనె సంచులు, హమాలీ, రవాణా చార్జీలను సైతం చెల్లిస్తున్నామన్నారు. మిగిలిన సొమ్ములు కూడా త్వరలోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తామన్నారు.

డీఈఎల్ఈడీ ఫీజులు చెల్లించండి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్ఈడీ) మొదటి సెమిస్టర్ 2022-24 బ్యాచ్, 2021-23 బ్యాచ్‌లో ఫెయిలైన విద్యార్థులు పరీక్ష ఫీజుల చెల్లింపునకు షెడ్యూల్ విడుదలైనట్టు ఏలూరు డీఈఓ పి.శ్యామ్‌సుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. 11వ తేదీ వరకు గడువు ఉందని, రూ.50 అపరాధ రుసుంతో ఈనెల 15 వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. 4 నుంచి 6 సబ్జెక్టులకు రూ.150, 3 సబ్జెక్టులకు రూ.140, 2 సబ్జెక్టులకు రూ.120, ఒక సబ్జెక్టుకు రూ.100 చెల్లించాలన్నారు.

ఎన్ఎంఎంఎస్ నమోదుకు గడువు పెంపు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): గతేడాది ఫిబ్రవరిలో జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షలో ఎంపికైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో తమ వివరాలు నమోదు చేసేందుకు గడువు తేదీ పొడిగించినట్టు డీఈఓ పి.శ్యామ్‌సుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీ వరకు గడువు ఉందని, అప్పటికీ ప్రక్రియ పూర్తికాకుంటే స్కాలర్‌షిప్ మంజూరుకాదని పేర్కొన్నారు.

కేంద్రీయ విద్యాలయ భవనం పరిశీలన

నూజివీడు : నూజివీడులో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయ భవనాలను కేంద్రీయ విద్యాలయ సంఘటన్ డిప్యూటీ కమిషనర్ డి.మంజునాథ్, ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు సోమవారం పరిశీలించారు. స్థానిక ఎంప్లాయిస్ కాలనీలోని స్కూల్ భవనంలో 16 గదులతో సిద్ధం చేసిన భవనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో స్టేజ్ నిర్మాణం, సైకిల్‌స్టాండ్ ఏర్పాటుపై సూచించారు. రాష్ట్రంలో 8 కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కాగా తరగతుల ప్రారంభంపై ఉత్తర్వులు రావాల్సి ఉందన్నారు. ముందుగా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తరగతులు ప్రారంభిస్తామన్నారు. సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిలో నియమిస్తామన్నారు. ఆర్డీఓ వై భవానీ శంకరి, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

3.25 లక్షల టన్నుల ధాన్యం సేకరణ

ఏలూరు(మెట్రో): జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 3.36 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించి ఇప్పటివరకు 3,25,043 టన్నుల ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. 254 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 41,442 మంది రైతుల నుంచి రూ.710.05 కోట్ల విలువైన ధాన్యాన్ని సేకరించామని, ఈ మేరకు రూ.657.85 కోట్లను వారి ఖాతాల్లో జమచేశామన్నారు. మరో రూ.52.20 కోట్లు బ్యాంకుల వద్ద జమ చేసే ప్రక్రియలో ఉందన్నారు. లక్ష్యంలో 97 శాతం ధాన్యం సేకరించామని, ధాన్యాన్ని పలు రైస్‌మిల్లులకు రవాణా చేశామన్నారు. ఈనెల 15 నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిలుపుదల చేస్తామని, రైతులు గమనించాలని కోరారు.

పక్కాగా సాగునీటి సరఫరా

- వంతుల వారీ విధానం అమలు
- నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు
- వృథాను అరికట్టేలా ఏర్పాట్లు
- జిల్లాలో 2.40 లక్షల ఎకరాల్లో దాళ్వా వరి సాగు



పెనుమంట్ర మండలం జుత్తిగ వద్ద జీఅండ్‌వీ కెనాల్

భీమవరం : రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం అన్నివిధాలా వ్యవసాయానికి అండగా నిలుస్తోంది. విత్తు నుంచి పంట విక్రయాల వరకూ భరోసా కల్పిస్తోంది. దీనిలో భాగంగా దాళ్వా సాగుకు సంబంధించి పూర్తిస్థాయిలో నీరందించేందుకు పటిష్ట ప్రణాళిక అమలుచేస్తోంది. గత రబీ సీజన్‌లో వంతులవారీగా సాగునీరు సరఫరా చేయడంతో నీటి వృథాను అరికట్టడంతో పాటు రైతులు అధిక దిగుబడులు సాధించారు. ఈ మేరకు ఈ సీజన్‌లోనూ వంతుల వారీగా నీటి విడుదలకు అధికారులు ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేస్తున్నారు.

దాళ్వాపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో దాళ్వా సీజన్‌లో అధిక దిగుబడులు సాధించేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇప్పటికే దాదాపు వరినాట్లు పూర్తికాగా కొన్నిచోట్ల రెండు దఫాలుగా ఎరువులు కూడా వేశారు. ఈ నేపథ్యంలో సాగునీటిని పొదుపుగా వినియోగించుకుని అధిక దిగుబడులు సాధించాలని వ్యవసాయ, నీటి పారుదల శాఖల అధికారులు సూచిస్తున్నారు. ఈ ఏడాది 57 శాతం మాత్రమే వర్షపాతం నమోదు కావడంతో సాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గతేడాది నవంబర్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఈ విషయం చర్చకు రాగా వంతులవారీ విధానంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీటిని సరఫరా చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు సోమవారం నుంచి ఏప్రిల్ 9 వరకు రెండు విడతలుగా సాగునీరు అందించాలని జలవనరుల శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

నాలుగు డివిజన్ల పరిధిలో..

జిల్లాలోని తణుకు, నరసాపురం, తాడేపల్లిగూడెం, ఉండి డివిజన్ల వారీగా వాటి పరిధిలో ఉన్న కాలువలకు సాగునీరు విడుదల చేయనున్నట్టు జలవనరులశాఖ ప్రకటించింది. ఉండి డివిజన్ జలవనరుల శాఖ పరిధిలో వెంకయ్య వయ్యేరు కాలువ ఆయకట్టులో మొత్తం 75,113 ఎకరాలకు సాగునీరు అందించాల్సి ఉండగా దీనిలో ఉండి కాలువ ఆయకట్టులో 41,151 ఎకరాలు, వెంకయ్య వయ్యేరు కాలువ ఆయకట్టులో 33,962 ఎకరాలు ఉన్నాయి. మొత్తంగా జిల్లాలో సుమారు 2.40 లక్షల ఎకరాల్లో దాళ్వా వరి సాగు చేస్తున్నారు.

ఉండి కాలువ ఆయకట్టు పరిధిలో..

భీమవరం, కాళ్ల, పాలకోడేరు, ఉండి, గణపవరం మండలాలకు గాను బ్రాంచ్ కెనాల్స్ పరిధిలో ఉన్న భూములకు ఈనెల 5న ఉదయం 6 గంటల నుంచి 11న ఉదయం 6 గంటల వరకు నీటిని సరఫరా చేస్తారు. అలాగే 18 నుంచి 24వ తేదీ వరకు, మార్చి 2న ఉదయం 6 గంటల నుంచి 8 వరకు, మార్చి 15న ఉదయం 6 నుంచి 21 వరకు, మార్చి 28న ఉదయం 6 గంటల నుంచి ఏప్రిల్ 3 వరకు సాగునీరు సరఫరా చేస్తారు.

వెంకయ్యవయ్యేరు కాలువ ఆయకట్టు పరిధిలో..

గణపవరం, పెంటపాడు, నిడమర్రు, ఆకివీడు, కాళ్ల మండలాల పరిధిలోని బ్రాంచ్ కెనాల్స్‌కు ఈనెల 11న సాయంత్రం 6 గంటల నుంచి 17 వరకు, 24న సాయంత్రం నుంచి మార్చి 1 వరకు, మార్చి 8 నుంచి 14 వరకు, 21 నుంచి 27 వరకు, ఏప్రిల్ 3 నుంచి 9న సాయంత్రం 6 గంటల వరకు సాగునీరు సరఫరా చేస్తారు.

నరసాపురం డివిజన్ కాలువ పరిధిలో....

- మొదటి విడతగా.. తణుకు, పెనుగొండ, ఇరగవరం, ఆచంట, పాలకొల్లు, పోడూరు, నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల్లోని కొన్ని గ్రామాలకు మొదటి విడతగా సోమవారం నుంచి 11వ తేదీ వరకు, 18 నుంచి 24 వరకు, మార్చి 2 నుంచి 8 వరకు, మార్చి 15 నుంచి 21 వరకు, మార్చి 28 నుంచి ఏప్రిల్ 3 వరకు సాగునీరు సరఫరా చేస్తారు.
- రెండో విడతగా.. ఇరగవరం, పెనుగొండ, ఆచంట, పాలకొల్లు, పోడూరు, పెనుమంట్ర, వీరవాసరం, యలమంచిలి, నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని గ్రామాలకు ఈనెల 11 నుంచి 17 వరకు, 24 నుంచి మార్చి 1వ తేదీ వరకు, మార్చి 8 నుంచి 14 వరకు, మార్చి 21 నుంచి 27 వరకు, ఏప్రిల్ 3 నుంచి 9వ తేదీ వరకు సాగునీరు సరఫరా చేస్తారు.

తణుకు డివిజన్ పరిధిలో..

- అత్తిలి కాలువపై సాగుచేసే తణుకు, ఇరగవరం, అత్తిలి, పెనుమంట్ర, పాలకోడేరు, గణపవరం మండలాల పరిధిలోని గ్రామాలకు మొదటి విడతగా ఈనెల 5 నుంచి 11 వరకు, 18 నుంచి 24 వరకు, మార్చి 2 నుంచి 8 వరకు, మార్చి 15 నుంచి 21 వరకు, మార్చి 28 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు సాగునీరు వదులుతారు.
- రెండో విడతగా.. గణపవరం, తణుకు, అత్తిలి, పెంటపాడు మండలాల్లోని గ్రామాలకు ఈనెల 11 నుంచి 18 వరకు, 24 నుంచి మార్చి 1 వరకు, మార్చి 8 నుంచి 14 వరకు, 21 నుంచి 27 వరకు, ఏప్రిల్ 3 నుంచి 9వ తేదీ వరకు సాగునీరు సరఫరా చేస్తారు.

ఏలూరు కాలువ పరిధిలో..

తాడేపల్లిగూడెం, పెంటపాడు మండలాల పరిధిలోని నందమూరు, నవాబుపాలెం, కృష్ణయ్యపాలెం, ఆరుగొలను, తాడేపల్లిగూడెం, యాగర్లపల్లి, తాళ్లముదునూరుపాడు, పెదతాడేపల్లి, పడాల, కడకట్ల గ్రామాలకు, పెంటపాడు మండలంలోని అలంపురం, ప్రత్తిపాడు, రాచర్ల, వల్లూరుపల్లి, దర్శిపర్రు, పెంటపాడు, జట్లపాలెం, ఉమామహేశ్వరం, మౌంజిపాడు, పడమర విప్పర్రు గ్రామాలకు సైతం రెండు విడతల్లో వంతుల వారీగా సాగునీటి సరఫరా చేస్తారు.

పకడ్బందీగా నీటి సరఫరా



దాళ్వా వరిసాగుకు వంతుల వారీ విధానం ద్వారా పకడ్బందీగా సాగునీరు సరఫరాకు ఏర్పాట్లు చేశాం. ఎక్కడా నీటి ఎద్దడి తలెత్తకుండా వంతుల వారీ విధానాన్ని అమలుచేస్తున్నాం. ఎప్పుడు ఏ ప్రాంతంలో నీటి సరఫరా ఉంటుందో రైతులకు తెలిసేలా వ్యవసాయశాఖతో కలిసి నీటిపారుదల శాఖ ప్రచారం చేస్తోంది. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే నీటి పారుదల శాఖ అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం. రైతులు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవాలి.

– ఎం.దక్షిణామూర్తి, ఈఈ, జిల్లా జలవనరుల శాఖ

అడవిలోకి పెద్ద పులి



కొవ్వాడ అటవీ ప్రాంతంలో ట్రాప్ కెమెరా

బుట్టాయగూడెం: రెండు వారాలుగా జిల్లాలోని పలు మండలాల్లోని ప్రజలను, ఫారెస్ట్ వైల్డ్‌లైఫ్ అధికారులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పెద్ద పులి అడవిలోకి వెళ్లినట్లు అటవీశాఖ అధికారులు చెప్పారు. ఆదివారం బుట్టాయగూడెం మండలం కొవ్వాడ సమీపంలో ఆవుపై పులి దాడి చేసి చంపిన విషయం తెలిసిందే. అయితే ఆవు కళేబరం వద్దకు పులి మళ్లీ తిరిగి వచ్చే అవకాశం ఉందని భావించిన వైల్డ్‌లైఫ్ అధికారులు ఆ పరిసర ప్రాంతాల్లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటుచేశారు. అలాగే పులిని బంధించేందుకు బోనులను కూడా సిద్ధం చేశారు. అయితే నాగన్నగూడెం కొండ వైపునకు వెళ్లిన పులి మళ్లీ తిరిగి వచ్చిన జాడలు ఎక్కడా కనిపించలేదని అధికారులు అన్నారు. సోమవారం అన్ని ప్రాంతాల్లో పరిశీలించామని ఎక్కడా కూడా పులి సంచరించనట్లు జాడలు లేవన్నారు. దీంతో అడవిలోనే పులి సంచరించే అవకాశం ఉందన్నారు. సోషల్ మీడియాలో పులి సంచారంపై అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ట్రాప్ కెమెరాలు మరికొద్ది రోజులపాటు అలానే ఉంచుతామని చెప్పారు.

ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్స్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఇంటర్మీడియెట్ ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్ సోమవారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఏలూరు జిల్లాలోని 12 కేంద్రాల్లో నిర్వహించిన ప్రయోగ పరీక్షలకు 1,230 మంది హాజరయ్యారు. ఉదయం 889 మందికి గాను 803 మంది, మధ్యాహ్నం 689 మందికి 635 మంది హాజరయ్యారు. ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఇంటర్మీడియెట్ పరీక్షల కన్వీనర్ బి. ప్రభాకర్ తెలిపారు.

బాధ్యతతో స్పందన అర్జీల పరిష్కారం

కలెక్టర్ ప్రశాంతి



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం(ప్రకాశం చౌక్): స్పందన ద్వారా వచ్చే అర్జీలను అత్యంత బాధ్యతతో పరిశీలించి అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. భీమవరం కలెక్టరేట్‌లో సోమవారం జేసీ ఎస్.రామసుందర్‌రెడ్డి, ఇన్‌చార్జి డీఆర్వో బి.శివన్నారాయణరెడ్డి, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కేసీహెచ్ అప్పారావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ ఆర్‌సీ ఆనందకుమార్, డీఎస్పీ బి.శ్రీనాథ్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అర్జీలపై క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన జరిపి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువు లోపు తప్పక పరిష్కారం చూపాలన్నారు. స్పందన కార్యక్రమంలో 235 అర్జీలను స్వీకరించామని, వాటిని వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

అర్జీల్లో కొన్ని..

- పెనుమంట్ర మండలం పొలమూరులో డంపింగ్ యార్డుతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.
- ఇంటి స్థలం కోసం ఆకివీడుకు చెందిన మీగడ చిన్నారావు అర్జీ అందజేశారు.
- తాడేపల్లిగూడెం మండలం మాధవరం గ్రామ నివాసి కళ్లేపల్లి సీతమ్మ తన కొడుకు, కోడలు బయటకు గెంటివేశారని, రక్షణ కల్పించాలని కలెక్టర్‌ను కోరారు.
- భీమవరం మండలం లోసరి గూట్లపాడు శివారు కొత్త పూసలమర్రు గ్రామానికి చెందిన వాటాల కౌసల్య తన కుమారుడు మోసం చేసి ఆస్తి రాయించుకున్నాడని, న్యాయం చేయాలని అర్జీ అందజేశారు.

నిట్‌లో వసతుల కల్పన వేగిరపర్చాలి

తాడేపల్లిగూడెంలోని ఏపీ నిట్‌లో మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తిచేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సోమవారం వెలగపూడి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం-2014లోని షెడ్యూల్-13 కింద ఏర్పాటుచేసిన విద్యాసంస్థలు, మౌలిక సదుపాయాలు, ప్రాజెక్టులపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. భీమవరం కలెక్టరేట్ నుంచి కలెక్టర్, అధికారులు హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ నిట్‌పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిట్‌కు సంబంధించి అప్రోచ్ రోడ్ల పనులు టెండర్ల దశలో ఉన్నాయని, నెలాఖరులోపు ప్రారంభిస్తారన్నారు. మేజర్ డ్రెయినేజీకి సంబంధించి రూ.3.85 కోట్లతో అంచనాలు రూపొందించగా రూ.2.50 కోట్లు మున్సిపాలిటీ జనరల్ ఫండ్స్ నుంచి కేటాయించారని, మిగిలిన రూ.1.35 కోట్లు నిట్ ఖర్చు చేస్తుందని, త్వరలోనే టెండర్లు పిలవనున్నామన్నారు. వాటర్ ప్లాంట్ పనులు జరుగుతున్నాయని, ఏప్రిల్ 30న ప్రారంభోత్సవం చేసేలా అధికారులను ఆదేశించామన్నారు. తాడేపల్లిగూడెం ఆర్డీఓ కె.చెన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ఎ.శామ్యూల్ పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికి 'ఆసరా'


రాష్ట్రంలో మహిళాభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారు. ప్రతి పథకంలోనూ మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారి సాధికారతకు కృషి చేస్తున్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు డ్వాక్రా మహిళలకు రుణమాఫీని వైఎస్సార్ ఆసరా సాయంగా అందిస్తున్నారు. జిల్లాలో నాలుగో విడత ఆసరా సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ఆచంట, ఉండి, పాలకొల్లు నియోజకవర్గాల్లో ఆసరా కార్యక్రమాలు నిర్వహించారు.

– పెనుగొండ/పాలకోడేరు/పాలకొల్లు అర్బన్



తూర్పుపాలెంలో ఆసరా సభకు హాజరైన మహిళలు


వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు



పథకాల లబ్ధి మా వ్యాపారాభివృద్ధికి, పిల్లల చదువులకు ఉపయోగపడుతోంది. నాకు అమ్మఒడి రూ.13 వేలు, చేదోడు రూ.10 వేలు, జగనన్న కాలనీలో స్థలం మంజూరుతో పాటు నాలుగు విడత ఆసరా సాయం రూ.13 వేల చొప్పున జమచేశారు.

–వేమన సత్యశ్రీ, ఆచంట

సంక్షేమం అందించారు



జగనన్న పాలనలో ఎంతో సంక్షేమాన్ని అందించారు. మహిళల అభ్యున్నతికి పాటు పడ్డారు. డ్వాక్రా రుణమాఫీనే కాకుండా అమ్మఒడి, చేదోడు వంటి పథకాలు అందించారు. రుణమాఫీ రూ.14 వేలు, అమ్మఒడి రెండేళ్లగా రూ.26 వేలు అందుకున్నా.

–గంటా రత్న మాణిక్యం, పోడూరు

మహిళల ఖాతాల్లోకే పథకాల లబ్ధి

సంక్షేమ పథకాల లబ్ధి మహిళల ఖాతాల్లో జమ చేసి వారిని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బలోపేతం చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం.

– చెరుకువాడ శ్రీరంగనాథరాజు, ఆచంట ఎమ్మెల్యే

(తూర్పుపాలెంలో సోమవారం జరిగిన ఆసరా కార్యక్రమంలో..)



తూర్పుపాలెంలో డ్వాక్రా మహిళలకు చెక్కు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

అన్నివర్గాలకూ సంక్షేమం

డ్వాక్రా మహిళలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం జగన్ నాలుగు విడతలుగా డ్వాక్రా రుణమాఫీ అమలు చేశారు. సమాజంలోని అన్నివర్గాల ప్రజలకూ సంక్షేమాన్ని అందిస్తున్నారు.

–గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి), వైఎస్సార్‌సీపీ పాలకొల్లు ఇన్‌చార్జి

(పాలకొల్లులో సోమవారం జరిగిన ఆసరా కార్యక్రమంలో..)



పాలకొల్లులో ఆసరా సంబరాల్లో మహిళలకు నమస్కరిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి

పథకాల్లో మహిళల భాగస్వామ్యం

ప్రతి మహిళను లక్షాధికారి చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకున్నారు. అమలు చేసిన ప్రతి పథకంలోనూ మహిళలను భాగస్వాములు చేశారు.

– పీవీఎల్ నర్సింహరాజు, డీసీసీబీ చైర్మన్

(పాలకోడేరులో సోమవారం జరిగిన ఆసరా కార్యక్రమంలో..)



పాలకోడేరులో ఆసరా చెక్కు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

ఇద్దరు పిల్లలతో అంగన్‌వాడీ కేంద్రం



రాపాకలో తనిఖీ చేస్తున్న దృశ్యం

ఇరగవరం : అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలో విస్తుపోయే విషయం బయటపడింది. కేవలం ఇద్దరు పిల్లలతో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. ఈ కేంద్రం కోసం ప్రభుత్వం నెలకు అద్దె, జీతాల కోసం రూ.20,500 వెచ్చిస్తోంది. వివరాలిలా ఉన్నాయి.. ఇరగవరం మండలం రాపాక గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు బూసి వినీత సోమవారం తనిఖీ చేశారు. 197, 199 నంబర్ల కేంద్రాల్లో 8 మంది పిల్లలు, ముగ్గురు గర్భిణులు, 11 మంది బాలింతలు చొప్పున ఉన్నారు. అయితే 198వ నంబర్ కేంద్రంలో మాత్రం ఇద్దరు ప్రీస్కూల్ పిల్లలు మాత్రమే ఉన్నారు. గర్భిణులు ఐదుగురు, బాలింతలు ఇద్దరు కేంద్రంలో నమోదై ఉన్నా తనిఖీ సమయంలో లేరు. అంగన్‌వాడీ కేంద్రంలో కనీసం 10 మంది పిల్లలు తప్పనిసరిగా ఉండాలి. లేకుంటే కేంద్రాన్ని మూసివేయాలి. అయితే ఇవేమీ పట్టించుకోకుండా ఐసీడీఎస్ అధికారులు ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారని వినీత ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అంగన్‌వాడీ ఆయా కోటిపల్లి వెంకటరమణ, టీచర్ బూసి శాంతకుమారిని వివరణ కోరగా వారు పొంతన లేని సమాధానం చెప్పారు. తణుకు సీడీపీఓ ప్రమోదిని, సూపర్‌వైజర్ కాంతకుమారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లగా ఇప్పటివరకు తమ దృష్టికి రాలేదని చెప్పారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని వినీత అన్నారు.

క్లుప్తంగా

మృతదేహం లభ్యం

యలమంచిలి: మొగల్తూరు మండలం పేరుపాలెం గ్రామానికి చెందిన తమ్మా అశ్వనీకుమార్ (26) చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు పడవలో నుంచి గోదావరిలో పడిపోవడంతో మరణించినట్లు ఎస్సై కాకి శివనారాయణ తెలిపారు. ఈ నెల మూడో తేదీన అశ్వనీకుమార్ గోదావరిలో పడిపోగా సోమవారం గోదావరిలో కొత్తగా నిర్మాణంలో ఉన్న రైలు బ్రిడ్జి వద్ద మృతదేహం లభించిందన్నారు. మృతుని సోదరుడు నాగ మల్లేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలిస్తాం

పోడూరు: అర్హులందరికీ ఇళ్లస్థలాలు అందించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గుమ్మలూరు శివారు పైడావ లబ్ధిదారులకు మంజూరైన ఇళ్లస్థలాల పట్టాలను తూర్పుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల స్థలాల పంపిణీ నిరంతర ప్రక్రియగా అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు గుంటూరి పెద్దిరాజు, తహసీల్దార్ బీబీవీ మురళీకృష్ణ, పార్టీ మండల కన్వీనర్ పిల్లి నాగన్న, ఎంపీటీసీ సభ్యులు అంబటి సుధాకర్, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, ఆర్‌ఐ కందుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

16 నుంచి ఎస్ఆర్‌కేఆర్‌లో హ్యాకథాన్ పోటీలు



భీమవరం ఎస్ఆర్‌కేఆర్‌లో హ్యాకథాన్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భీమవరం: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఈనెల 16, 17 తేదీల్లో జాతీయ స్థాయిలో ప్రజ్వలన 2కే24 జాతీయస్థాయి హ్యాకథాన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు చెప్పారు. పోటీల పోస్టర్‌ను సోమవారం కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ సాగి రామకృష్ణనిశాంత్ వర్మ ఆవిష్కరించిన సందర్భంగా వివరాలను వెల్లడించారు. హ్యాకథాన్ పోటీల్లో విజేతలకు రూ.30 వేల నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఇప్పటికే తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి విద్యార్థి బృందాలు పోటీల్లో పాల్గొనేందుకు పేర్లను నమోదు చేయించుకున్నారన్నారు. కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు, సీఎస్‌ఈ హెడ్ వి.చంద్రశేఖర్, జీఎస్‌వీ శిరీష పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు బాలిక

తుని: ఇంట్లో అలిగి అన్నవరం రైల్వేస్టేషన్‌కు వచ్చిన బాలికను గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించినట్టు జీఆర్పీ ఎస్సై ఎస్‌కే అబ్దుల్ మారూఫ్ సోమవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి పట్టణానికి చెందిన 17 ఏళ్ల బాలిక ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయింది. అన్నవరం రైల్వేస్టేషన్ ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై అనుమానాస్పదంగా కనిపించడంతో జీఆర్పీ కానిస్టేబుళ్లు శ్యామ్ త్రినాథ్, సూర్య ప్రకాష్ నాగసాయి ఆమెను ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పకపోవడంతో బాలికను తుని జీఆర్పీ సేషన్‌కు తీసుకువచ్చారు. జీఆర్పీ ఎస్సై బాలికను ప్రశ్నించగా తనది అత్తిలి అని చెప్పగా, అత్తిలి పోలీసులకు సమాచారం ఇచ్చి అదృశ్యంపై కేసు నమోదు చేశారు. తల్లిదండ్రులకు ఫోన్ చేసి తుని జీఆర్పీ స్టేషన్‌కు రప్పించి బాలికను వారికి అప్పగించారు.

స్పందన ఫిర్యాదులు తక్షణం పరిష్కరించాలి



భీమవరం వన్‌టౌన్ స్టేషన్‌లో మహిళల సమస్యను వింటున్న ఎస్పీ అజిత

భీమవరం: భీమవరం వన్‌టౌన్ పోలీసుస్టేషన్ ఆవరణలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఎస్పీ వేజెండ్ల అజిత ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. అనంతరం వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో కేసుల వివరాలను తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్పందనలో అర్జీ ఇచ్చేందుకు వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేసి ఎస్పీ అజిత వడ్డించడం విశేషం. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) వి.భీమారావు, ఎస్‌బీ సీఐ తిలక్, వన్‌టౌన్ సీఐ అడబాల శ్రీను పాల్గొన్నారు.

మావుళ్లమ్మకు ఇంద్రకీలాద్రి నుంచి సారె



ఇంద్రకీలాద్రి నుంచి అమ్మవారికి సారె తీసుకుని వచ్చిన దృశ్యం

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారికి విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ చెన్నా జనార్ధనరావు, కె.వెంకటరాజు, ఆలయ సిబ్బంది అర్చకులు సోమవారం సారె అందించారు. ధర్మ ప్రచార పరిషత్ కార్యక్రమంలో భాగంగా ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థాన సభ్యులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో మావుళ్లమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ మానేపల్లి నాగన్నబాబు, పాలకవర్గ సభ్యులు రామాయణం సత్యనారాయణ, ముత్యాల రామారావు, భాగ్యలక్ష్మి, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన 26 మంది తహసీల్దార్లు

భీమవరం (ప్రకాశం చౌక్): పశ్చిమగోదావరి జిల్లాలో బదిలీపై వచ్చిన తహసీల్దార్లు సోమవారం ఆయా మండలాల్లో బాధ్యతలు చేపట్టారు. ప్రత్యేక తహసీల్దార్ కేఆర్‌సీసీ ఎల్‌వీఎస్ రామకృష్ణ, పాలకొల్లు తహసీల్దార్‌గా పి.మధుసూదనరావు, ఆచంటలో పి.శెట్టి, మొగల్తూరులో బీఎస్ఆర్ భాస్కర్, నరసాపురంలో ఎస్ఎస్ ప్రసాద్, యలమంచిలిలో సీహెచ్ విజయశ్రీ, పోడూరులో బీబీవీ మురళీకృష్ణ, పెనుగొండలో ఆర్‌వీవీ రోహిణి దేవి, పెనుమంట్రలో కె.లక్ష్మీకల్యాణి, డీఏఈవో భీమవరం టీఎల్ఎస్ఎస్‌గా ప్రసాద్, భీమవరం తహసీల్దార్‌గా ఎల్.శివకుమార్, వీరవాసరంలో జె.సుశీలదేవి, ఉండిలో కె.శ్రీనివాస్, కాళ్లలో ఎస్.శ్రీదేవి, పాలకోడేరులో కె.నాగార్జున, ఆకివీడులో జె.వెంకటేశ్వరి, డీఏఓగా ఎల్.నరసింహారావు, తణుకులో బీఎం ముత్తేశ్వరరావు, ఇరగవరంలో పీవీవీ జయసూర్యకుమార్, అత్తిలిలో ఎ.తాతారావు, తాడేపల్లిగూడెంలో బి.మురళీకృష్ణ, గణపవరంలో వై.రాంబాబు, పెంటపాడులో ఎస్.సురేష్ బాబు, కలెక్టరేట్ సూపరింటెండెంట్‌లుగా పీహెచ్‌జీఆర్ పాపారావు, సీహెచ్ దుర్గాప్రసాద్, పీఏ కృష్ణారావు బాధ్యతలు స్వీకరించారు.

అదృశ్యమైన వృద్ధురాలి మృతదేహం లభ్యం



పైడిముక్కల గంగాదేవి (ఫైల్)

తణుకు: గత నెలలో అదృశ్యమైన వృద్ధురాలు కాల్వలో కాలువలో శవమై తేలింది. తణుకు హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న పైడిముక్కల గంగాదేవి (75) మృతదేహం సోమవారం వెంకట్రాయపురం ఆంధ్రాసుగర్స్ ఎదురుగా గోస్తనీ నదిలో లభ్యమైంది. మానసిక స్థితి సరిగ్గా లేక గంగాదేవి గత నెల 18న ఇంట్లోంచి బయటకు వెళ్లారు. తిరిగి రాకపోవడంతో కుమారుడు వీరవెంకటసత్యనారాయణమూర్తి తణుకు పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పట్లో పట్టణ ఎస్సై కె.శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే సోమవారం గోస్తనీ నదిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైనట్లు వచ్చిన సమాచారంతో తణుకు రూరల్ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ఆచూకీ కోసం గాలించగా గంగాదేవి మృతదేహంగా నిర్ధారించారు. దీనిపై పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత



కళ్ళచెరువులో పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శివరామకృష్ణ

కామవరపుకోట: అక్రమంగా నిల్వ ఉంచిన 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుకుని, ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ పి.శివరామకృష్ణ చెప్పారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జిల్లా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ కరణం కుమార్‌కు అందిన సమాచారం మేరకు కళ్లచెరువు గ్రామంలో చౌటుపల్లి నాగరాజు ఇంటిలో సోమవారం తనిఖీలు నిర్వహించగా 60 ప్లాస్టిక్ గోనె సంచుల్లో నిల్వ ఉంచిన 300 కేజీల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. చౌటుపల్లి నాగరాజు, కేస్ రామవరానికి చెందిన చిక్కాల సుబ్బారావులపై కేసు నమోదు చేశారు. బియ్యం విలువ రూ.1.20 లక్షలు ఉంటుందని సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ తహసీల్దార్ బి.కన్యాకుమారి, ఆర్‌ఐ కె.సారథి, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

FORM No. I.T.C.P -17

[See Rule No.52 & 53 of the Second Schedule to the Income Tax Act, 1961)

NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhavan, Dabagardens, Visakhapatnam-530020.

R.P.No. 529 of 2017 in O.A.No.383 of 2016

IDBI Bank , Bhimavaram Branch, Bhimavaram, West Godavari District.
Versus
Sri K. Srinivasulu Reddy & others

To

CD -2: Sri Addanki Kanaka Raju, S/o. Sri Addanki Prakasam, H.No. 19-16-121, Ward No.30, Katari Nagar, Bhimavaram, West Godavari District.

Whereas in execution of Recovery Certificate dated **25.09.2017** in **O.A.No. 383/2016** for **Rs.1,25,21,592/-** (Rupees one crore twenty five lakhs twenty one thousand five hundred and ninety two Only) along with pendentallite and future interest **@12.75%** p.a. with yearly rests from **18.04.2016** till realization/ the date of payment and costs **Rs.1,72,060/-** (Rupees one lakh seventy two thousand and sixty only) has become due against you (Fully and severally), the undersigned has ordered the sale of the under mentioned immoveable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on after 15 days from the date of publication of this notice has been fixed for drawing up the **Proclamation of sale** and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SCHEDULE - B

(Property belonging to 2nd Defendant Sri Addanki Kanaka Raju under Document No.3801/2009 registered at Office of District Registrar, Bhimavaram : Vacant site in an area of 950 Sq.yds or 794.35 Sq.mts near D.No.4-9 on southern side out of 2650 sq.yds on northern side out of Ac.1.40 cents in middle out of Ac.8.70 cents in full covered by R.S. No.200 situated at Yanamadurru, within yanamadurru Gram Panchayati, Bhimavaram Mandal, within SRO of Bhimavaram, West Godavari District and **Bounded by: East:** 30 feet wide joint passage, **South:** Site of R. Nathaniyel Raju in this number, **West :** Site of Bogireddy Rama Rao, **North:** Site of Seshayya in this number.

SCHEDULE - C

(Property belonging to 3rd Defendant Sri Boina Venu Gopal Balaji under Document No.3802/2009 registered at Office of District Registrar, Bhimavaram : Vacant site in an area of 1025 Sq.yds or 857 Sq.mts near D.No.4-9 on southern side out of 2976 sq.yds on northern side out of Ac.1.40 cents in middle out of Ac.8.70 cents in full covered by R.S. No.200 situated at Yanamadurru, within yanamadurru Gram Panchayati, Bhimavaram Mandal, within SRO of Bhimavaram, West Godavari District and **Bounded by: East** : 30 feet wide joint passage, **South:** Site of B. Seshayya in this number, **West** : Site of Bogireddy Rama Rao, **North:** Site of R.N. Raju in this number.

SCHEDULE - D

(Property belonging to 4th Defendant Sri Boddu Seshaiah under Document No.3803/2009 registered at Office of District Registrar, Bhimavaram : Vacant site in an area of 1150 Sq.yds or 961.58 Sq.mts near D.No.4-9 on southern side out of 3800 sq.yds on northern side out of Ac.1.40 cents in middle out of Ac.8.70 cents in full covered by R.S. No.200 situated at Yanamadurru, within yanamadurru Gram Panchayati, Bhimavaram Mandal, within SRO of Bhimavaram, West Godavari District and **Bounded by: East:** 30 feet wide joint passage, **South:** Site of A. Kanaka Raju in this number, **West** : Site of Bogireddy Rama Rao, **North:** Site of Boina Venu Gopala Balaji in this number.

SCHEDULE - E

(Property belonging to 5th Defendant Sri Musuku Krishna under Document No.5514/2008 registered at Office of District Registrar, Machilipatnam : Vacant site in an area of 950 Sq.yds or 836 Sq.mts near D.No.1/148-1 covered S.No.124/1 situated at Pothepalli Village, within Pothepalli Gram Panchayati, Machilipatnam Mandal, within SRO of Machilipatnam, Krishna District and **Bounded by: East** : 15 feet wide road, **South:** Site of Bethina Srinivasa Rao, **West** : Site of Seelan Alokaas, **North:** Road.

SCHEDULE - F

(Property belonging to 6th Defendant Sri Nadakuduru Ravi Kiran under Document No.4285/2010 registered at SRO Gunupudi: Vacant site in an area of 1258.4 Sq.yds or 1052.22 Sq.mts or Ac.0.26 cents on western side out of Ac.2.00 cents out of Ac.4.00 cents on northern side out of Ac.2.00 cents out of Ac.4.00 cents on northern side of Ac.6.00 cents on southern side out of Ac.23.15 cents in full covered by S.No.697, situated at Gunupudi, Bhimavaram Town, within the limits of Bhimavaram Municipality, within SRO Gunupudi, West Godavari District and **Bounded by: East** : Land of M. Prabhakar, **South:** Land of Mindi Appa Rao, **West** : Road outskirts of Bhimavaram, **North:** 30 ft wide Road.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 22nd August, 2023)

(AVASARALA ANIL)
RECOVERY OFFICER-I
Debts Recovery Tribunal , Visakhapatnam

FORM No. I.T.C.P -17

[See Rule No.52 & 53 of the Second Schedule to the Income Tax Act, 1961)

NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhavan, Dabagardens, Visakhapatnam-530020.

R.P. No. 635 of 2017 in OA No. 295 of 2016

IDBI Bank Limited, Bhimavaram Branch, West Godavari District
Versus
M/s Jaya Lakshmi Rice Mill India Pvt Ltd & others

To

(CD-1): M/s.Jaya Lakshmi Rice Mill India Pvt Ltd., Gurram Govinda Rao, D.No. 24-15-11, Kallkullivari Street, Bhimavaram, West Godavari District - 534202.
(CD-2): Mr. Gurram Govardhana Rao, Dr.No.24 -10-28/1, DNR College Road, Bhimavaram, West Godavari District - 534202.
(CD-3): Mr. Sannidhi Rama Satyanarayana, D.No. 3-17, Bhimavaram Village, Akiveedu Mandal, West Godavari District - 534235.
(CD-4): Mr. Kotha Srinivasa Rao, D.No. 19-19-2/3, Katari Nagar, JP Road, Bhimavaram, West Godavari District - 534201.
(CD-5): Mr. Nerella Venkata Rama Mohan Rao, D. No.17-74, Chilukurivari Street, Near Rly Stn, Akiveedu Mandal, West Godavari District-534235.
(CD-6): Mr. Voleti Venkata Satya Suresh Kumar, D. No.1-59(4), Main Road, Akiveedu Mandal, West Godavari District-534235.
(CD-7): Mr. Undavalli Narasimha Rao, D.No.1-138, Gollavani Tippa Village, Dirusumarru Panchayat, Bhimavaram Mandal, West Godavari District-534239.
(CD-8): Smt. Undavallil Tulasamma, D. No.1-138, Gollavani Tippa Village, Dirusumarru Panchayat, Bhimavaram Mandal, West Godavari District-534239.

Whereas in execution of Recovery Certificate dated **30.03.2017** in **O.A.No.295/2016** issued by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam for an amount of **Rs.5,56,47,301/-** (Rupees Five Crore Fifty Six Lakhs Forty Seven Thousand Three Hundred and One Only) along with pendentallite and future interest **@13.50%** p.a. compounded with yearly rests from **16.03.2016** till realization / date of payment with cost of **Rs.1,88,860/-**(Rupees One Lakh Eighty Eight Thousand Eight Hundred and Sixty only) has become due against you, the undersigned has ordered the sale of the under mentioned immoveable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on after 15 days from the date of publication of this notice has been fixed for drawing up the **Proclamation of sale** and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SCHEDULE PROPERTIES

SCHEDULE "B" PROPERTY: Immovable Property of the deceased Undavalli Koti Venkata Krishna, S/o U Narasimha Rao, mortgaged by way of deposit of original tittle Deed i.e Regd. Sale Deed as security of Cash Credit Loan sanctioned to the 1st Defendant and the property in the hands of Defendants/CDR 7 & 8: All that part the residential site of an extent of Ac. 0-20 cents or 809.400 Sq.mtrs Southern side centrally located in an extent of Ac.1-63 cents located as Northern side part out of total Ac. 3-21 cents in R.S No. 565/2 of Bhimavaram Village, Taluka, Mandalam and SRO, West Godavari District having the following **Boundaries: East** : Land sold to Bhupathiraju Anjiraju, **South** : Land sold by Padamata Kumara Swamy & others, **West** : Land sold to Sannidhi Rama Satyanarayana (D-2 Schedule "C"), **North** : 30 Links width common Road (15 Links width site left from this property and 15 Links left from other side property of formation of road).

The schedule property vested on Undavalli Koti Venkata Krishna, S/o U Narasimha Rao, by virtue of Regd. Sale Deed under Document No. 6482/2005 dated 22.10.2005 of Sub-Registrar's Office at Bhimavaram.

SCHEDULE-C: All that the residential site of an extent of Ac. 0-20 cents or 809.400 Sq.mtrs Southern side centrally located in an extent of Ac.1-63 cents located as Northern side part out of total Ac. 3-21 cents in R.S No. 565/2 of Bhimavaram Village, Taluka, Mandalam and SRO, West Godavari District having the following **Boundaries: East** : Land sold to Undavalli Koti Venkata Krishna (Schedule B), **South** : Land sold by Padamata Kumara Swamy & others, **West** : Land sold to Jalluri Pooma Chandra Rao, **North** : 30 Links width common Road (15 Links width site left from this property and 15 Links left from other side property of formation of road).

The schedule property vested on the 3rd Defendant Sri Sannidhi Rama Satyanarayana, S/o S. Trimurthulu by virtue of Regd. Sale Deed under Document No. 6485/2005 dated 22.10.2005 of Sub-Registrar's Office Pedana, Krishna District.

SCHEDULE "D": All that the residential site of an extent of Ac. 0-20 cents or 809.400 Sq.mtrs Southern side centrally located in an extent of Ac. 1-63 cents located as Northern side part out of total Ac. 3-21 cents in R.S No. 565/2 of Bhimavaram Village, Taluka, Mandalam and SRO, West Godavari District having the following **Boundaries: East** : Land sold to Kotha Subba Rao, **South** : 30 Links width common Road (15 Links width site left from this property and 15 Links left from other side property of formation of road), **West** : Land sold to Tammina Viswanatha Rao, **North** : Land of Kurisetti Nageswara Rao & others.

The schedule property vested on the 4th Defendant Sri. Kota Srinivas, S/o K Saibaba by virtue of Regd. Sale Deed under Document No. 6486/2005 dated 22.10.2005 of Sub-Registrar's Office at Bhimavaram.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the day 19th October, 2023)

(AVASARALA ANIL)
RECOVERY OFFICER-I
Debts Recovery Tribunal , Visakhapatnam

FORM NO.14 [See Regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.906 of 2017 in OA No.185 of 2015

IDBI Bank Limited, Palangi Branch, West Godavari District
Versus
Sri Vegesna Saraswathi & another

To:

(CDR -1) Smt. Vegesna Saraswathi, W/o. Sri V.V.S.K.D.N. Soma Raju, H.No. 27-17-85/2, A.S.R. Nagar, Ward No.36, Bhimavaram, West Godavari District.
(CDR -2) Sri Vegesna Venkata Satya Kanaka Durga Naga Soma Raju, S/o. Sri V. Sundara Rama Raju, H.No. 27-17-85/2, A.S.R. Nagar, Ward No.36, Bhimavaram, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA No.185/2015** an amount of **Rs.66,08,505/-** (Rupees Sixty Six Lakhs Eight Thousand Five Hundred and Five Only) along with pendentellite and future interest **@13.75%** p.a. with compounded yearly rests w.e.f **13-03-2015** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

You are hereby ordered to appear before the undersigned on **14/03/2024 at 10:30 a.m.** for further proceedings.

In addition to the sum aforesaid you will be liable to pay, ...

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date : 21/12/2023)

(B.N.S.V.S.K.Bangarraju)
RECOVERY OFFICER

FORM NO.14 [See Regulation 33(2)]

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/1305/2018 **Date : 03.10.2023**

IDBI Bank, Danvaipeta Branch, Rajahmundry, East Godavari District.
Versus
Sri Kaila Poornaiah & Others

To:

(CD -4) Sri Kanumuri Kasi Raju, S/o. Sri K. Krishnam Raju, D.No.4-56, Raju Street, Bhimavaram, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA No.37/2017** an amount of **Rs.1,01,51,978/-** (Rupees One Crore One Lakh Fifty One Thousand Nine Hundred and Seventy Eight Only) along with pendentellite and future interest **@12.75%** p.a. compounded with yearly rests from **31-12-2016** till realization/ date of payment and costs of **Rs.1,35,000/-** (Rupees One Lakh Thirty Five Thousand Only) has become due against you (Jointly and severally/Fully/Limited).

You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

You are hereby ordered to appear before the undersigned on **13/02/2024 at 10:30 a.m.** for further proceedings.

In addition to the sum aforesaid you will be liable to pay:

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

(Given under my hand and the seal of the Tribunal, on this date : 03/10/2023)

(Avasarala Anil)
Recovery Officer,
Debts Recovery Tribunal, Visakhapatnam

FORM -16

[See Rule 48 of the Second Schedule to the Income Tax Act, 1961)

OFFICE OF THE RECOVERY OFFICER - I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

ORDER OF ATTACHMENT OF IMMOVABLE PROPERTY
in
R.P.No. 799/2019 in O.A.No. 418/2016

IDBI Bank, Danvaipeta Branch, East Godavari District.
Versus
Sri Shek Samshuddin & others

(CD-1) Sri Shek Samshuddin, S/o. Chinnsubhani, D.No.2-90, Mulanka Pedalanka, Kalidindi Mandal, Krishna District, A.P.
(CD-2) Smt. Goluguri Lakshmi Parvathi, W/o. Goluguri Venkata Reddy, HIG 103, APHB Colony, Ward No.17, Bhimavaram, West Godavari District, A.P.
(CD-3) Smt. Karri Parvatamma (Died), W/o. Venkata Reddy (Died), D.No. 3-183 (1), Aravalli, Attili, West Godavari District, A.P.
(CD-4) Smt. Satti Venkata Lakshmi, W/o. Subbi Reddy, D.No. 1-88, Block No.1, Penumantra Village and Mandal, West Godavari District, A.P.
(CD-5) Sri Goluguri Sri Rama Reddy, S/o. Satyanarayana Reddy, D.No. 26-8-28/S1, Shiridi Sai Apartments, Balusumudi, Bhimavaram, West Godavari District, A.P.
(CD-6) Sri Goluguri Venkata Reddy, S/o. Satyanarayana Reddy, HIG 103, APHB Colony, Ward No.17, Bhimavaram, West Godavari District, A.P.
(CD-7) Sri Goluguri Rama Krishna Reddy, S/o. Satyanarayana Reddy, S1, Shiridi Sai Apartments, Bhimavaram, West Godavari District, A.P.
(CD-9) Sri Kovvuri Adireddy, S/o. Butchireddy, Beside Main Road, Subbarayudu Temple, Neetipudi, Narsapur Mandal, West Godavari District, A.P.

Whereas you the above said Certificate Debtor has failed to pay the sum of **Rs.1,49,65,603/-** (Rupees One Crore Forty Nine Lakhs Sixty Five Thousand Six Hundred and Three only) along with pendentallite and future interest **@14%** p.a. compounded with yearly rests from **22.04.2016** and costs of **Rs.1,94,000/-** (Rupees One Lakh Ninety Four Thousand only) has become due against you in respect of Recovery Certificate dated **28.01.2021 in OA No.418/2016** issued by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam and sent to the undersigned to be recovered from the Certificate Debtors.

It is ordered that you, the said Certificate Debtors, are hereby prohibited and restrained until further order of the undersigned, from transferring or charging the under mentioned properties in any way and that all persons be, and that they are hereby prohibited from taking any benefit under such transfer or charge.

SCHEDULE OF THE PROPERTY

Item No.1: West Godavari District, Bhimavaram Mandal, Bhimavaram Sub-Registrar, within the Municipal Limits of Bhimavaram, in Ward No.18, Gunupudi Village, covered by R.S. No.250, 252, 253, 255, 257, 258 & 259, and Layout approved by A.P. Housing Board of Plot No.HIG-1/A-103, Phase II of 288.38 Sq.yds and the Property **Bounded by: East** : Land of HIG - I/A-104, **South:** 40 feet Wide Layout Road, **West** : 340 feet Wide Layout Road, **North:** Private Land of St. Maris School.

(Property covered under Sale Deed No.6480/2004, dated.04.11.2004 in the name of Goluguri Lakshmi Parvathi i.e CDR -2).

Item No.2: All that site measuring an extent of Ac.0.50 cents which comprising an extent of 0.15 cents covered by R.S. No.230/4 and an extent of Ac.0.35 cents out of 0.63.5/6 cents which is out of Ac.2.60 cents situated at Sesali Village, Sesali Grama Panchayat, SRO, Undi, Kalla Mandal, West Godavari District and the Property **Bounded by: East** : Land of Ganesha Venkata Rama Krishna Rao, **South:** Land of K. Subbayya, **West** : Land of Samatam Venkata Lakshmi Kantha Rao, **North:** Land of Adabla Narimani and another.

(Property covered under Sale Deed No.246/2010, dated.04.02.2010 in the name of Goluguri Lakshmi Parvathi i.e CDR -2).

